ANDHRA JYOTI VIJAYAWADA; Regd No. H. 243

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212, 74243

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	విశింటద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	4-88	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 – విజయవాడ – 10.

సంపుటి 14
సంచిక 115

విజయవాడ, అక్టోబర్ 27, 1973 శనివారం

4 పేజీలు
16 పైసలు

122832

చలనచిత్ర (సచిత్రవారపత్రిక)
ఏజంట్లకు, పాఠకులకు ఒక మనవి!
చలనచిత్ర దీపావళి సంచిక అదనపు ప్రతులు సంపటంలో రాష్ట్రం నలుమూలల నుంచి విలేఖలు టెలిగ్రాములు, ట్రంక్ టెలిఫోన్లద్వారా కోరుతున్నారు. దీపావళి సంచిక ప్రతులు మాకిక ఏమీ మిగిలలేదు. గమనించ ప్రార్థన.
40 పేజీలు 80 పైసలు
త్వరపడండి!
మేనేజరు, చలనచిత్ర, P.B.No. 4, విజయవాడ-520002.

ప్రపంచవ్యాప్తంగా మొత్తం అమెరికా సేనల అప్రమత్తత

పశ్చిమాసియా సంక్షోభంలో రష్యా జోక్యం తప్పదేమోనన్న భావంతో వాషింగ్టన్ చర్య

అక్టోబర్ 31 న కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 26— పట్నాయక్ తన తీర్మానాన్ని ఆమోదించడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఈ నెల 31 వ తేదీ గానీ, నవంబర్ రెండవ తేదీగాని జరగవచ్చునని ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ పి. జనార్దన్ రెడ్డి చెప్పారు.

పట్నాయక్ ఎత్తుకంపై కొన్ని వివరణలు కోరుతూ కేంద్ర నాయకులతో చర్చించి జనార్దన్ రెడ్డి నిన్న నాయకత్వం ఇవ్వడానికి వచ్చారు.

లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి ఎ.ఐ.సి.సి. అధ్యక్షులు డాక్టర్ శంకరదయాళ్ శర్మ అధ్యక్షత వహించవచ్చునని. కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.సి. పంత్ కూడా సమావేశానికి హాజరుకావచ్చునని అయన విలేకరులతో చెప్పారు.

ఈ సమావేశం జరిగిన తరువాత నాలుగు అయిదు రోజులలో కొత్త నాయకుని ఎన్నుకోవడానికి లెజిస్లేచర్ పార్టీ మరొకసారి సమావేశమవుతుందని అయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతోను, కేంద్ర నాయకులతోను చర్చించి తరువాత రాష్ట్రంలో ప్రజా ప్రతుత్వం నవంబర్ 12 న ప్రారంభం కావున్న పార్లమెంటు సమావేశాలకు ముందు ఏర్పాటు కావలదన్న భావన తనకు కలిగిందని శ్రీ జనార్దన్ రెడ్డి చెప్పారు.

ప్రధానితోను కేంద్ర నాయకులతోను చర్చలలో నాయకత్వం సమస్య చర్చించారా అని ప్రశ్నించగా, నాయకత్వం విషయం తర్చించలేదు కాని అధ్యక్షుల విషయం కూడ అని అయన సమాధానమిచ్చారు. ఈ అంశంపై మరింత వివరణ ఇవ్వడానికి అయన నిరాకరించారు.

ఇది ఇలా వుండగా ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ మూర్తి నాయుడు మాట్లాడుతూ, సమితి పట్నాయక్ ఎత్తుకాన్ని ఆమోదించడంతో 85 మంది కాంగ్రెస్ లెజిస్లేచర్ రాజీనామా పత్రాలు సమర్పించవచ్చునని చెప్పారు.

"మేము అందరం లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ వర్గులం" అని శ్రీ నాయుడు విలేకరులతో అన్నారు. అయన కూడా శ్రీ జనార్దన్ రెడ్డితో పాటు నిన్న ఢిల్లీ వచ్చి తిరిగివచ్చారు.

అయితే ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి రద్దు గురించి చేస్తారు కాంగ్రెస్ నాయకులు ప్రకటించిన తరువాత లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి తేదీ నిర్ణయం కావలదని, శ్రీ పి. వి. నరసింహారావుకు నమ్మకం కలిగించడంద్వారా తెలుస్తున్నది.

ఢిల్లీ చర్చలలో పాల్గొన్న తెలంగాణా కాంగ్రెస్ లెజిస్లేచరు కూడా పట్నాయక్ నిన్న తిరిగివచ్చారు

ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవికోసం ప్రయత్నిస్తున్నట్టు చెప్పబడుతున్న ముగురు నాయకులు నిన్న కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.సి. పంత్‌తో వేర్వేరుగా చర్చలు జరిపారు.

వీరు శ్రీ పి.వి.నరసింహారావు, శ్రీ జలగం వెంగళరావు, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి.

నాయకత్వం సమస్యపై అధిష్ఠానవర్గం పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభంకావడానికి ముందే నిర్ణయంతీసుకుంటుందని శ్రీ పంత్ వీరికి మాటగా ప్రాయంగా చెప్పినట్టు తెలుస్తున్నది.

సిరియా, ఈజిప్టులకు సోవియెట్ మిస్సైల్స్, భారీ టాంకులు వస్తున్నట్టు బీరూట్ వార్తలు

మూడవసారి యుద్ధ విరమణ ఉల్లంఘన జరిగినట్టు ఇజ్రాయెల్ ఆరోపణ: ఈజిప్టు ఖండన

వాషింగ్టన్, అక్టోబర్ 26—

మొత్తం ప్రపంచంలోని లక్షలాది అమెరికా సైనికులను, వైమానికులను, నావికులను అప్రమత్త స్థితిలో వుంచారు. అవసరమైతే పశ్చిమాసియాకు వెళ్ళడానికి సిద్ధంగా వుండవలసిందిగా ఆదేశించారు.

అమెరికా సైన్యాలను అప్రమత్త స్థితిలో వుంచవలసిన పరిస్థితి దాదాపు సమసిపోయిన కొన్ని గంటల తరువాత కూడా యుద్ధ సన్నద్ధస్థితి కొనసాగుతున్నది.

రష్యా ఎత్తుకంగా పశ్చిమ ఆసియాకు సైన్యాలను పంపగలదని వార్త మావ దృష్ట్యా అమెరికా ముందు జాగ్రత్త చర్యకు అప్రమత్త స్థితిని ప్రకటించింది.

అమెరికాలోని 22 లక్షలమంది సైనిక సిబ్బందిని దాదాపు యుద్ధ సన్నద్ధ స్థితిలో వుంచారు.

అత్యవసర పరిస్థితిలో సంక్షోభం వచ్చిన రంగానికి సైనికులను పంపే 82 వ వైమానికదళం కూడా సర్వసన్నద్ధ స్థితిలో వున్నది. ఈ వైమానిక దళం విమానాల ద్వారా సైనికులను, ఇతర ఆయుధాలను యుద్ధరంగానికి హుటాహుటిని తరలించగలదు.

అమెరికా సైన్యం అప్రమత్తత

పశ్చిమ ఆసియాలో సోవియెట్ రష్యా ఎత్తుకంగా జోక్యంచేసుకొనే అవకాశంపట్ల "ముందు జాగ్రత్త చర్యగా" మొత్తం ప్రపంచంలోని తన సైన్యాలను అమెరికా రక్షణ శాఖ అప్రమత్త స్థితిలో వుండవలసిందిగా హెచ్చరించింది.

ఈ హెచ్చరిక "ముందు జాగ్రత్త చర్య"గా పైటిహౌసు కూడా అభివర్ణించింది.

పశ్చిమాసియాలో శాంతి పరిరక్షణలో అమెరికా కలసి రాకపోయినప్పటికి రష్యా తన సైన్యాలను పశ్చిమాసియాకు పంపగల అవకాశం వుందని, ఎత్తుగ్రీవంగా కాల్పుల విరమణ అమలు జరిగే సందర్భంగా రష్యా ప్రయత్నించవచ్చునని అమెరికాకు సమాచారం అందిందని సీనియర్ డెమొక్రాటిక్ సెనేటర్ ఒకరు చెప్పడంతో

నిన్న తెల్లవారుజామున రష్యా ప్రయత్నాలను గురించి అమెరికాను హెచ్చరించినట్టు అందింది.

సైన్యాలకు హెచ్చరిక ఉత్తర్వును అమెరికా రక్షణ శాఖ మంత్రి జారీచేశారు.

ఇజ్రాయెల్, అరబ్బుల మధ్య కాల్పుల విరమణ పర్యవేక్షణకు రష్యా, అమెరికాలు సైన్యాలను పంపాలని ఈజిప్టు కోరినట్టు సోవియెట్ రష్యా రేడియో ద్వారా తన దేశ ప్రజలకు తెలియజేసింది.

రష్యా ఎత్తుకంగా తన సైన్యాలను పంపగలదనే వార్త మావ దృష్ట్యా అమెరికా తన సైన్యాలను అప్రమత్త స్థితిలో వుంచాలని ఆదేశించిన విషయం రేడియో ప్రసారంలో ప్రస్తావించలేదు.

సైన్యాలను పంపాలనే ఈజిప్టు అభ్యర్థనను అమెరికా తిరస్కరించింది.

పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలును పర్యవేక్షించడానికి సైన్యాలను పంపడానికి రష్యా పంపిద్ధమవ్వ కనరచినట్టు సీనియర్ ఈజిప్టు అధికారి వెల్లడించారు.

అయితే, అమెరికన్ సైన్యాలులేకుండా రష్యా సైన్యాల కాల్పుల విరమణకు పర్యవేక్షణకు ఈజిప్టు అంగీకరించేది లేదని ప్రెసిడెంట్ సాదాత్ పలహారాడు అప్రమత్తగోర్సలే వెలడించలేదు.

అమెరికా సైన్యాలను ఎలాగు అప్రమత్త స్థితిలో వుంచినది వివరించడానికి వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ గెరాల్డ్ వారెన్ నిరాకరించారు.

పశ్చిమ ఆసియాలో ప్రస్తుత పరిస్థితిలో సోవియెట్ సైన్యాల జోక్యానికి అమెరికా వ్యతిరేకమని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ ప్రకటించారు.

సోవియెట్ అభిప్రాయాలను పంచుకోవడానికి ప్రెసిడెంట్ నిక్సన్ అమెరికా సైన్యాలను అప్రమత్త స్థితిలో వుంచినట్టు లిబియన్ పత్రికా గోష్ఠిలో కిసింజర్ వివరించారు.

"ఏ రూపంలోనైనా" అమెరికా, రష్యా తమ సైన్యాలను పశ్చిమాసియాలో ప్రవేశింపజేయడానికి అమెరికా వ్యతిరేకించిందని. ఆయన ప్రకటించారు.

సిరియా, ఈజిప్టులకు భారీ రష్యన్ టాంకులుకూడా వస్తున్నట్టు, మార్గమధ్యంలో వున్నట్టు ఇవి తెలిపాయి

ఉల్లంఘన

ఇజ్రాయెల్ ఆరోపణ

టెల్‌అవీవ్, అక్టోబర్ 26— సిరియా ద్వీపకల్పం కొనసాగుతున్న తన పెట్రోల్ ట్యాంకర్లలో ఒకదానిపై ఈజిప్షియన్లు దాడిచేశారని, మూడో కాలువ పొడవునా టాంకు దళాలు మోటారు బోట్లుతో వస్తున్నవని, ఉద్వాగా ఈజిప్టు మరల (మూడవసారి) యుద్ధ విరమణ ఉల్లంఘన జరిగినదని ఇజ్రాయెల్ వెలు ఆరోపించింది.

ఏమ టాంకరేమ ఈజిప్షియన్లు ముందినట్టు ఇజ్రాయెల్ సైనికాధికారవర్గం చెప్పింది.

ఈజిప్టు ఖండన

ఇజ్రాయెల్ ఆరోపణను ఈజిప్టు వెలు అండించింది ఈజిప్షియన్ కృతీయ సైనిక దళం యుద్ధ విరమణను ఈ ఉదయం ఉల్లంఘించినదన్న ఆరోపణను కూడా కయిరో ఖండించింది.

ఆంధ్రలో త్వరలో ప్రజాప్రభుత్వం

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 26— ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో పార్టీ మైనంతో త్వరలో ప్రజా ప్రభుత్వాలను పునరుద్ధరించాలని కేంద్ర మంత్రివర్గంలోని రాజకీయ వ్యవహారాల సంఘం వెలు నిన్న యించింది

ఇదివరకు ఆంధ్రంగిరక వ.జోరాలను గురయిన ఈ రెండు రాష్ట్రాలలోను తిరిగి సామూలు పరిస్థితి ఏర్పడినట్టు సంఘం గుర్తించింది.

ఆంధ్రలో మల్కీ వ్యతిరేక ఉద్యమం కొనసాగగా, ఉత్తరప్రదేశ్‌లో పాయిదా పోలీసు తిరుగుబాటు వల్లకారణ కారణ మయింది.

ఉపసంఘం సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతవహించారు.

పట్నాయక్ వత్తిడికాన్ని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యకర్తలతో పాటు అందరు అమోదించేటట్టు చూడడానికి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్.డి. శర్మ, కేంద్ర హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె.సి. పంత్ త్వరలో ఆంధ్రలో పర్యటించగలరని తెలుస్తున్నది.

గడాఫీ తిరిగి ట్రిపోలీ చేరిక

కయిరో, ఈజిప్షియన్ వార్తలతో మూడు గంటలపేపు ఉర్పలు జరిపిన లిబియా నాయకుడు కర్నల్ గడాఫీ నిన్న తిరిగి ట్రిపోలీకి చేరుకున్నారు.

ఈజిప్టుకు సమితి అగ్రగామి సైనికదళం పయనం

భద్రతా సంఘం తీర్మానం దృష్ట్యా ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ చర్య

న్యూయార్క్, అక్టోబర్ 26—

పశ్చిమాసియాలో యుద్ధ విరమణ పర్యవేక్షణకు అయిదు అగ్ర రాజ్యాలు మినహా ఇతర దేశాల సైనికులతో సమితి శాంతి పరిరక్షక దళాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ ఇండియాతో సహా ఎనిమిది అలీన దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని భద్రతా సంఘం నిన్న అమోదించింది.

పశ్చిమాసియాలో యుద్ధ విరమణ పర్యవేక్షణకు వెంటనే ఈజిప్టు వెళ్ళవలసిందిగా సైప్రస్‌లోని ఆస్ట్రియా, ఫిన్లెండ్, స్వీడన్ దళాలను సమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ ఆదేశించారు.

గత బుధవారంనాడు అలీన దేశాలు రూపొందించిన ముసాయిదా తీర్మానంలో శాంతి పరిరక్షకదళం ఎలా వుండాలన్న విషయం ఎట్టి మార్పు చేయలేదు. ఆ దళంలో అమెరికా సోవియెట్ యూనియన్ సైనిక దళంకూడా వుండడానికి అవకాశం కల్పించారు.

యుద్ధ విరమణ పర్యవేక్షణకు అమెరికా, రష్యాల సేవలను పశ్చిమాసియాకు పంపాలని ఈజిప్టు విదేశాంగ మంత్రి మహమ్మద్ ఎల్ జయాత్ చేసిన ప్రతిపాదన వ్యాయవమ్మతమవుతుందని సోవియెట్ యూనియన్ మొన్న పేర్కొన్నది.

అమెరికా వ్యతిరేకత

అయితే, ఆ ప్రతిపాదనను అమెరికా తన వ్యతిరేకత తెలియజేసింది. పశ్చిమాసియాలో శాంతి పరిరక్షక కార్యకలాపాలలో రెండు అగ్రరాజ్యాలు జోక్యంచేసుకొనే సమయం ఇంకా రాలేదని అమెరికా ప్రకటించింది.

శాంతి పరిరక్షక దళంలో ఏయే దేశాల సేనలు వుండాలన్న సమస్యపై మాస్కో, వాషింగ్టన్‌లమధ్య తలెత్తిన వివాదం ప్రమాదకర స్థాయికి చేరుకున్నది.

అలీన దేశాల చర్చలు

అలీన దేశాలు మరికొన్ని చర్చలు జరిపి, ఆ తర్వాత తగిన రూపొందించిన ముసాయిదా తీర్మానాన్ని వివరించారు.

వివరించిన ముసాయిదాలో ఇలా పేర్కొన్నారు:

"పశ్చిమాసియాలో యుద్ధ విరమణ పర్యవేక్షణకు అగ్ర రాజ్యాలు మినహా సమితిలో

(మిగతా 2 వ పేజీలో)

లోకం తీరు

"మరికొన్నాళ్ళపోతే కాఫీ, రెండిడ్లీ కలిపి రూపాయి అవుతుంది. హోటళ్ళలో చిల్లర ఇవ్వాల్సినబాధ వుండదు"

సమితి శాంతిదళం నియామకం తర్వాతకూడా సూయెజ్‌లో పోరు

కయిరో, అక్టోబర్ 26— పశ్చిమాసియాలో యుద్ధ విరమణకు భద్రతా సంఘం రెండవ సారి చేసిన విజ్ఞప్తి కూడా ఉల్లంఘించి సూయెజ్ సరస్సు చుట్టుప్రక్కల నేటి ఉదయం కూడా పోరాటం జరుగుతున్నట్టు ఈజిప్షియన్ పత్రిక "అల్ అహ్రామ్" నేడు పేర్కొన్నది.

ఇజ్రాయెల్ ప్రకటన

సూయెజ్‌కు ఉత్తరంగా ఈజిప్షియన్ టాంకులు, టాంకులు విధ్వంసక రాకెట్లు నేడు దాడి ప్రారంభించినట్టు టెల్‌అవీవ్‌లో ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి ప్రకటించారు.

ఈజిప్టు దాడులను ఇజ్రాయెల్ సేనలు తగు విధంగా ఎదుర్కొంటున్నట్టు ఆ ప్రకటనలో చెప్పారు.

ఇజ్రాయెల్ ఆయిల్ టాంకర్ ముంచివేత

సూయెజ్ నిండు కాలువలో ఈజిప్టు దాడిపలితంగా ఇజ్రాయెల్ ఆయిల్ టాంకర్ మునిగిపోయినట్టుకూడా చెప్పారు. ఆ టాంకరులో ఎంతమంది పున్నది ఎందరు మరణించినది ఆ ప్రకటనలో తెలియజేయలేదు.

ఈ టాంకరేమ భారత కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 12 30 గంటలకు ముందే సిసిలీలు యు.పి.ఐ వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

సూయెజ్ వద్దగల పోరాటం జరుగుతున్నట్టుగా "అల్ అహ్రామ్" పత్రిక పేర్కొనగా, సూయెజ్ కాల్వమధ్య నిర్మించి ఉన్నదని ఏ సమయంలైనా పోరాటం చెలరేగవచ్చునని మరొక కయిరో పత్రిక "అల్ అహ్రామ్" పేర్కొన్నది. అయితే పోరాటం కొనసాగుతున్నట్టు ఆ పత్రిక పేర్కొనలేదు.

యుద్ధ విరమణ పరిశీలక బృందాలు

పోర్టసయ్యద్, ఇస్మాయిలియా ప్రాంతాలలో యుద్ధ విరమణ పరిశీలక బృందాలు రెండు తమ స్థావరాలకు చేరినట్టు అల్ అహ్రామ్ పత్రిక నిన్న వెల్లడించింది.

సిరియా రంగంలో ప్రశాంతి

సిరియా యుద్ధరంగంలో నిన్న కాల్పులు విరిపోయినట్టు డమాస్కస్‌లోని సమితి పరిశీలకుల కార్యాలయం ప్రతినిధి నిన్న చెప్పారు.

గ్రీక్ ఆయిల్ టాంకర్ ముంచివేత

సూయెజ్ నిండు కాలువలో ఒక గ్రీక్ ఆయిల్ టాంకరును ఇజ్రాయెల్ నిన్న ముంచిపోయినట్టు మధ్యప్రాచ్య వార్తా సంస్థ తెలియజేసింది.

కర్నల్ గడాఫీ కయిరో ఆగమనం

కయిరో, అక్టోబర్ 26— లిబియన్ నాయకుడు కర్నల్ మామర్ గడాఫీ తన పదవి తప్పనిసరిగా నిన్న ఇక్కడికి వచ్చారు. ఆయన ఇక్కడకు వచ్చిన వెంటనే పశ్చిమాసియా పరిణామాలపై ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదాత్‌తో చర్చలు జరిపారు

గడాఫీకి తోడుగా ప్రధాని మేజర్ అబ్దుల్ సలామ్ జలూద్ కూడా కయిరో చేరుకున్నారు.

'స్వప్రయోజనాల దృష్ట్యానే నిక్సన్ చర్య': సెనెటర్ ఫుల్‌బ్రైట్ వ్యాఖ్య

వాషింగ్టన్, అక్టోబర్ 26— ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ సేనలను అప్రమత్తతలో వుంచడం ప్రెసిడెంట్ నిక్సన్ తీసుకున్న తర్వాత రాజకీయ వ్యవహారాలతో తీసుకున్నచర్య అని తాను మరింతగా నమ్ముతున్నానని సెనెట్ విదేశ వ్యవహారాల పరిశీలక సంఘం చైర్మన్, డెమొక్రటిక్ సెనెటర్ ఫుల్‌బ్రైట్ వేదికపై రాత్రి ఇక్కడ వ్యాఖ్యానించారు.

పత్రికలవారు అడిగిన ప్రశ్నలకు అయన జవాబిస్తూ, తమ తర్కతకు కారణం ప్రెసిడెంట్ నిక్సన్‌కు సోవియెట్ ప్రభుత్వం పంపిన లేఖయేనని వైట్‌హౌస్ అధికారులు చెప్పారని. కాని విదేశాలకి సోవియెట్ లేఖలో "జోక్యం" లేదేలేదని అన్నారు.

రక్షణశాఖ ఇడ్డెట్టు మద్దతు సంపాదించుకోవడం కోసంగాని, లేదా కాంగ్రెసు ఇరువైపుల అనుమతి తీసుకోకుండా అమెరికన్ సేనలను విదేశాలకు పంపడానికి ప్రెసిడెంటుకు గల అధికారాలను కుంచించే బిల్లుపై కాంగ్రెస్ తుదిదీటింగ్ జరక్కుండా నిలదొక్కడానికి గాని తన్మధ్య తీసుకున్నట్టు అయన అభిప్రాయపడ్డారు.

శ్రీ కామేశ్వరరావుచే ఆమరణ నిరశన దీక్ష ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 26— విద్యుత్ బోర్డు కార్మికుల కోర్కెల సాధనకు ఉద్యోగుల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ ఎస్. ఎ. ఎస్. కామేశ్వరరావు విద్యుత్ సౌధవద్ద ఆమరణ నిరశనదీక్ష ప్రారంభించారు.

భారీ వర్షాలవల్ల 12 లక్షల ఎకరాలలో పరిపంటకు దెబ్బ

గుంటూరు, కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాలలో ప్రత్తిపంట కూడా నాశనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 26— గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీవర్షాలవల్ల రాష్ట్రం కోస్తా జిల్లాలు, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో మహారు 12 లక్షల ఎకరాలలో పరిపంట దెబ్బతిన్నది. ఇదిగాక వేలాది ఎకరాలలో ప్రత్తిపంట కూడా దెబ్బతిన్నది.

జిల్లా కలెక్టర్లమంచి అందిన ప్రాథమిక వివరాలనుబట్టి, పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రధానంగా తణుకు, కాలూకారు కృష్ణాజిల్లాలోని దివి తాలూకా, గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో మహారు నాలుగు లక్షల ఎకరాలలోని పరిపంట ఎక్కువగా దెబ్బతిన్నట్టు ఇక్కడ అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

గుంటూరు జిల్లాలోని ప్రాంతాలలో, ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ప్రత్తిపంట బాగా దెబ్బతిన్నది.

జిల్లా కలెక్టర్లమంచి పూర్తి వివరాల కోసం ప్రయత్నిస్తున్నట్టు అధికారవర్గాలు తెలియజేశారు.

మొత్తంగా వేసిన ప్రత్తిపంట దెబ్బతిన్నది.

హైదరాబాద్‌లో కేంద్ర యూనివర్శిటీ

హైదరాబాద్, అక్టోబర్ 26— హైదరాబాద్‌లో వెంకట్నాథ్‌కు వంటిచ్చిందిన

(మిగతా 2 వ పేజీలో)



మా తండ్రిగారు శ్రీ అనుమోలు ధనకోటేశ్వరరావుగారు 22-10-73 సోమవారం సాయంత్రం గం॥ 5-30 లకు స్వర్గస్థులైనారని తెలియపరచుటకు చింతించుచున్నాము. 5-11-73 న తేదీ పృథ్వీపాడులో మా పృథ్వీగృహమున పెద్దకర్మ జరుపబడును.

కలు.
కుమారులు : ఎ.సి.ఎస్. ప్రభాకరరావు
ఎ. సత్యనారాయణ.



1973 అక్టోబర్ 27 శనివారం	1973 అక్టోబర్ 28 ఆదివారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక శుద్ధ పాడ్యమి ఉ॥ 8.35 వరకు. పూర్తి వర్జ్యం: సా॥ 11.21 నుంచి 1 03 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక శుద్ధ విదియ: ఉ॥ 9.34 వరకు: ఉ॥ 6.58 వర్జ్యం: సా॥ 11.15 నుంచి 12.59 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

అనుమానాలు, ఆరోపణలు

అభిశంసన (ఇంపీచ్‌మెంట్) తప్పించుకొనవలె నన్న తాపత్రయంతోనే వైట్‌హౌస్ టేపులను అప్పగించడానికి ప్రెసిడెంట్ నిక్సన్ నిర్ణయించాడా? లేక, "ట్రికీ డిక్" అని తనకున్న పేరుకు తగినట్టు దీనిలో ఏదో ట్రిక్ వున్నదా?

ఎంతకైనా నిక్సన్ తగినవాడే. అందువల్లనే అభిశంసన ప్రమాదంపట్ల భయ సందేహాల కారణంగానే ఆయన టేపుల విషయమై తన పాత పట్టుదలను సడలించుకొనలేదని పెక్కుమంది అమెరికన్‌లు అనుమానిస్తున్నారు.

కొందరేమో, టేపులలో తనకు మేడకు ఉచ్చు బిగించగల భాగాలను మార్చివేసి, లేదా చెరిపివేసి, అటు తర్వాతనే వాటిని అప్పగించడానికి ప్రెసిడెంట్ నిక్సన్ నిర్ణయించి వుండవచ్చునని అంటున్నారు.

మరి కొందరేమో మరింత ముందుకు కూడా వెడుతున్నారు. వాటర్‌గేట్ ప్రాసిక్యూటర్ కాక్స్ బర్తరఫ్‌కు టేపుల అప్పగింత విషయమై ఆయన పట్టుదల మాత్రమే కారణం కాకపోవచ్చునని వీరు భావిస్తున్నారు.

పార్టీకోసం వసూలుచేసిన కొన్ని నిధులలో పెద్ద మొత్తాన్ని నిక్సన్ భుక్తంచేసుకున్నాడని, ఇందుకు తగు సాక్ష్యాధారాలను కాక్స్ కనుగొన్నాడని, అందువల్లనే ఆయనను బర్తరఫ్‌చేయడం నిక్సన్‌కు అత్యావశ్యకమైనదని వీరు ఆరోపిస్తున్నారు.

ఇన్ని అనుమానాలకు, ఇట్టి ఆరోపణలకు తావిచ్చిన తర్వాత అభిశంసన తీర్మానాన్ని నిక్సన్ తప్పించుకున్నా, ప్రెసిడెంట్‌గా కొనసాగినా, అది తనకుగాని, తన మాటకుగాని, చేతలకుగాని ఎంతమాత్రం విలువలేని స్థితిలోనే కాదా?

శాశ్వత ఉద్యోగాలకు 3198 అభ్యర్థుల నిర్ణయం

జిల్లా స్థాయిలో కలెక్టర్లు పూర్తిచేసినట్టు శ్రీ సరీన్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 26— గత ఆగస్టు నెలలో రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం అయా జిల్లా కలెక్టర్లు, ఎల్.డి.సి. స్థాయిలో టైపిస్టులు, టైపోటైపిస్టులతో సహా 3198 మంది కాంట్రాక్టు ఉద్యోగుల ఎంపికచేయడం జరిగిందని, వారిని శాశ్వత ఉద్యోగులుగా తీసుకోవడానికై ఈ ఉత్తర్వులు తీసుకున్నారని గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్.సి. సరీన్ వెల్లడించారు. జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలియచేశారు.

కాంట్రాక్టు ఉద్యోగులను ఎన్నికచేయడానికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించిందని అయన పేర్కొన్నారు.

ప్రత్యేక పరీక్షలకు కూర్చొనడానికి నిర్ణయించిన కొన్ని మార్కులను పూర్తిచేసి, అభ్యర్థులను మాత్రమే ఈ పరీక్షలకు అనుమతించాలని సూచించడం జరిగిందని అన్నారు.

ఉత్తరాంధ్ర జిల్లాలోని కొందరు ఉద్యోగులు దాఖలుచేసిన రిట్ పిటిషన్ పై హైకోర్టు పై ఉత్తర్వు జారీచేసిన కారణాన, ఆ జిల్లాలో కాంట్రాక్టు ఉద్యోగుల పెర్మనెంటు పూర్తి కాలేదని శ్రీ సరీన్ చెప్పారు. జిల్లా కలెక్టర్లు తమ ఎంపికింద ఉద్యోగ పనులకు నేరుగా అభ్యర్థులను రిక్రూట్ చేసుకొనరాదని ఆదేశిస్తూ 1970 లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని. పెనుకటిచే తరిగుతుల కమిషన్ సిఫారసులపై ఒక నిర్ణయం తీసుకొనేవరకు ఈ క్రమం అనుసరిస్తూ వుంటుందని ప్రభుత్వం ఉత్తర్వులలో తెలుపబడినది.

గత ఆగస్టు నెలలో ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు జారీచేసిన ఉత్తర్వులో వారి పరిధిలో వున్న ఉద్యోగులలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికోసం ప్రత్యేక పరీక్షలు జరపాలని కోరింది.

పర్సోనెల్ కమిషన్ ఏడు కాంట్రాక్టర్ అభ్యర్థుల ఎన్నికకు సంబంధించిన కార్యక్రమాన్ని పూర్తి చేసింది. మిగతా మూడు కాంట్రాక్టర్ అభ్యర్థుల ఎన్నిక వ్యవహారాన్ని పూర్తి చేస్తున్నదని శ్రీ సరీన్ చెప్పారు.

పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, వివిధ శాఖాధిపతుల కార్యాలయాలలో పని గుమాస్తాలుగా ఉద్యోగుల ఉద్యోగాలను క్రమబద్ధంచేసే విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ హెచ్. సి. సరీన్ తెలిపారు.

వరంగల్లు ఇంజనీరింగ్ కాలేజి ప్రతిపత్తికి కేంద్రం గుర్తింపు

వరంగల్లులో నిర్మితమవుతున్న రీజనల్ ఇంజనీరింగు కాలేజి ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. దానికి ఇవ్వబడిన గ్రాంటులో తన వాటా క్రింద 10 లక్షల రూపా

(మిగతా 3 వ కాలంలో)

యుద్ధ విరమణ పట్ల మొరాకో వైముఖ్యం

రీబాట్, అక్టోబర్ 24— పశ్చిమాసియా యుద్ధాన్ని అంతమొందించాలని కోరుతూ భద్రతామండలి ప్రవేశపెట్టిన తీర్మానాలను మొరాకో రాజు నేడు వ్యతిరేకించాడు.

అక్రమిత అరబ్ భూభాగాల నుంచి ఇజ్రాయెల్ పూర్తిగా వైదొలగిపోయేవరకు పోరాటం కొనసాగించవలసిందిగా రాజు అరబ్ దేశాలకు విజ్ఞప్తిచేశాడు.

రబాత్‌లో అరబ్ రాయబారులతో జరిపిన సమావేశంలో రాజు ఈ విజ్ఞప్తి చేశాడు.

ఇప్పటివరకు ఇరాక్, సోషలిస్టియన్ గెరిల్లా సంస్థ, కువైట్‌లు భద్రతా మండలి తీర్మానాలను తిరస్కరించాయి.

కాంగ్రెసు అధ్యక్షునితో శ్రీ రాజమల్లు భేటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24— శ్రీ రాజమల్లు, శ్రీ వెంగళరావు నేటి పొయంత్రం విడివిడిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీశంకర్ దయాళ్‌శర్మను కలుసుకుని చర్చలు జరిపారు.

వారి చర్చలలో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏర్పాటు సమస్య ప్రాధాన్యం వహించినట్టు తెలుస్తున్నది.

నేటి రాత్రి ఇక్కడ తెలిసిన సమాచారాన్నిబట్టి, ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రోద్యమం సంబంధంగా రద్దుచేసిన ఎ. సి. సి. ని రద్దు కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ పట్టుబట్టి సత్తాన్ని ఆమోదించిన తరువాత పునర్నిర్మాణం చేస్తారని తెలుస్తున్నది.

కొందరు పార్టీ లెజిస్లేటర్లు, పార్లమెంటు సభ్యులు కూడా నేడు డాక్టర్ శర్మను కలుసుకున్నారు.

ప్రదానిలో పర్యటన జరిపిన వారిలో శ్రీ ప్రభాకరరెడ్డి, శ్రీ పుదుచేరి తంగరెడ్డి, శ్రీ వెంగళ రెడ్డి, శ్రీ దశరథరామ రెడ్డి, శ్రీ ఆంధోనీ రెడ్డి కూడా వున్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేయాలి

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నలుగురు పార్టీలోని ప్రతినిధివర్గం నేడు ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకుని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరింది.

కృష్ణాజిల్లా మాజీ కాంగ్రెసు సోషలిస్టు పోరం కన్వీనర్ శ్రీ వెనిగళ్ళ వెంకటేశ్వరరావు ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. రాష్ట్ర నాయకుడుగా యువకుని ఎన్నుకోవాలని ప్రధానిని కోరారు.

ఈ ప్రతినిధి వర్గం నిన్న రాష్ట్రపతి గిరిని కలుసుకుని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాను కూడా కలుసుకుని రైల్వే సర్వీసు సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

ప్రధానితో మైనారిటీల ప్రతినిధివర్గం భేటీ

అఖిలభారత అల్పసంఖ్యాక, బలహీన వర్గాల సమాన్య అంధ్రకు చెందిన ముగ్గురు సభ్యులుగల ప్రతినిధివర్గం నేడు ప్రధాని కలుసుకొని, రాష్ట్ర నాయకత్వంలో బలహీన వర్గాలకు, పెద్దార్థ తరగతులకు అవకాశం ఇవ్వాలని కోరారు.

హైదరాబాద్‌లో చిట్‌ఫండ్ కంపెనీ అధిపతి అరెస్టు

హైకోర్టు ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24— నగరంలో ఇంటెగ్రేటెడ్ చిట్ ఫండ్స్ పేరే జీడిగ్ డిరెక్టర్ శ్రీ కె. నాగభూషణరావును అరెస్టు చేయవలసిందిగా హైకోర్టు నిన్న ఉత్తర్వులు జారీచేసింది.

ఈ సమయం నగర పోలీసు కమిషనర్ శ్రీ పి. జి. కృష్ణమూర్తిగారు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అందు పడి లక్షల రూపాయల మేరకు మోసం చేశారని ఆరోపణలున్నాయని అన్నారు.

నగర పోలీసులు చిట్‌ఫండ్ కంపెనీకి జరిగినట్టున్న అవకతవకలను గమనించి గత ఆగస్టు మూడవ తేదీన మేనేజింగ్ డైరెక్టరును అరెస్టు చేశారు. కాని ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జీ అతనికి బెయిలీపై విడుదలకు ఉత్తర్వు చేశారు. దీనిపై నగర పోలీసు శాఖ హైకోర్టులో దరఖాస్తు పెట్టుకొన్నది

దేశంలో పాక్ గూఢచారి ముఠా

అలహాబాద్, అక్టోబరు 24— ఇక్కడకు సమీపంలోని రక్షణ దళాలకు చెందిన ప్రాంతంలో శనివారం నాడు సైనిక దుస్తులలో తిరుగుతున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేయగా పాకిస్తాన్ తరపున తీవ్రంగా పనిచేసే గూఢచారి ముఠా వున్నట్టు కనుగొనడానికి ఆధారాలు దొరికినవని పోలీసులు నేడు తెలియజేశారు.

దేశంలోని రక్షణ కర్మాగారాలు, వాటి నిర్వహణకు సంబంధించిన వివరాలు అరెస్టుఅయిన ఎస్. ఆర్. హుసేన్‌కు తెలుసునట.

అరెస్టుఅయిన వెంటనే రక్షణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, కుటుంబానికు సంబంధించిన శేంద్ర గూఢచారి సంస్థ అధికారులు దర్యాప్తుకు వచ్చారు.

జర్నలిస్టులకు మోటారు సైకిళ్లు

సిండికేట్ బ్యాంకి ఆర్థిక సహాయం

మణిపాల్, అక్టోబర్ 24— పత్రికా రచయితలకు నిధి అవిరామమైన కృషి కంచేయడానికి నవంబర్ అయిదవ తేదీనుంచి పదవ తేదీవరకు సిండికేట్ బ్యాంకు వారు జర్నలిస్టుల వారోత్సవాన్ని నిర్వహిస్తారు.

జర్నలిస్టులకు మ్యూచల్ కాని మోటారు సైకిళ్ళు కాని కొనుక్కొనడానికి బ్యాంకి వారు సుమారు పదిలక్షల రూపాయలవరకు ఆర్థిక సహాయం చేస్తుంది.

అనేకమంది పెద్ద పెద్ద వస్తువులు కొనుగోలుకు కూడా ఆర్థికంగా సహాయపడగలదని బ్యాంకు అధికారులు పేర్కొన్నారు.

జర్నలిస్టు వారోత్సవం బొంబాయి, న్యూఢిల్లీ, విజయవాడ, నాగపట్నం, అహమ్మదాబాద్, హైదరాబాద్, సికింద్రాబాద్, తిరువనంతపురం, మద్రాసులలో అన్ని ప్రాంతీయలకు, బెంగళూరులోని కొన్ని ప్రాంతీయలకు నిర్వహిస్తారు.

ఈ వారోత్సవ సమయంలో బ్యాంకులలో కొత్త ఎకౌంట్లు ప్రారంభించినవారికి లక్కీడిప్ కూడా జరుగుతుంది.

(1 వ కాలం తరువాయి)

యం మొత్తాన్ని కేంద్రం విడుదలచేసిందని ఆయన తెలిపారు.

వరంగల్లులోని ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాలను 1972 అక్టోబరు నెలలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలమధ్య గ్రాంటులు అందాయి. ఈ మధ్య కాలంలో ఆ సంస్థకు ఉస్మానియా యూనివర్సిటీ గుర్తింపు లభించింది.

ఆ తరువాత అదే సంవత్సరం అక్టోబర్ రెండవ తేదీన జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ ఎర్పాటైంది. దానికి ఈ కాలేజిని అనుబంధ సంస్థగా రూపొందించడం జరిగింది. అప్పటినుంచి వరంగల్ ఇంజనీరింగు కాలేజికి కేంద్ర గ్రాంటు లభించడంలో కొంత ఇబ్బంది ఎర్పడింది.

బెంగుళూరు నగరాల వార్తలు

హైదరాబాద్ వర్తకుని అరెస్టు

హైదరాబాద్, అక్టోబర్ 23— కంటోన్మెంట్ గుడిలోని 16/ఎ నంబరుగల చౌక ధర దుకాణాన్ని నిర్వహిస్తున్న శ్రీ కరీమ్ అలీ ఖాన్ నిన్న అంతరంగిక భద్రతాశాఖ క్రింద అరెస్టుఅయ్యాడు.

10 బస్తాల చక్కెరను స్మగ్లింగ్ అమ్మడమే కారణంతో ఈ అరెస్టు చేసినట్టు నగర పౌర సరఫరాలశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

శ్రీ సంజీవదేవ్ సూచన

అతీంద్రియ శక్తులు సంగురించి, పైథాగరస్ ఒక రీతిలో మనం పరిశోధనలు చేయవలసిన అవసరం వున్నదని. శ్రీ సంజీవదేవ్ నిన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మానవిక తత్త్వశాస్త్రపై ప్రసంగిస్తూ సూచించారు.

కమ్యూనిస్టు దేశాలతో సహా పెక్కు దేశాలు అతీంద్రియ శక్తులపై విస్తృతమైన పరిశోధనలు జరుపుతున్నాయని ఆయన అన్నారు.

పైట్ జుక్ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన ఈ సమావేశానికి ప్రొఫెసరు శ్రీ ఇ. జి. పరమేశ్వరన్ అధ్యక్షత వహించారు.

డాక్టర్ శ్రీ ఎస్. ఇన్నయ్య, శ్రీ సంజీవదేవ్‌ను పరిచయం చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా నిర్మాణ కార్యకరల సంఘం

భూముల సంపత్తి, మండలపరిషత్ పనులు, ఇళ్ళ స్థల సేకరణ తదితర సమస్యలపై పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆశిస్తున్నట్టు మహబూబ్‌నగర్ జిల్లా నిర్మాణ కార్యకర్తల సంఘం ఇటీవల తీర్మానించింది.

ఆ అవసరమైనంగానున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేవిధంగా సామూహిక సత్యాగ్రహాలు అక్టోబరు 26వ తేదీ నుంచి నిర్వహించాలనికూడా తీర్మానించారు.

సమావేశానికి అధ్యక్షుడు శ్రీ పి. హనుమంతరావు అధ్యక్షత వహించారు.

శ్రీ కాశీరాం మృతికి సంతాపం

కానన పత్రికకు శ్రీ కాశీరాం మృతికి సంతాపమూతకంగా ఈ నెల 25 వ తేదీన ఇక్కడ సభ జరిగింది.

మైదానిటిలు, బలహీనవర్గాల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరావు అధ్యక్షత వహించారు.

ప్రొఫెసరు సి. ఎం. ఆదామ్స్, శ్రీ పి. నారాయణ, శ్రీ కె. ఆదామ్, శ్రీ పి. వి. ఆర్. భట్టి తదితరులు శ్రీ కాశీరాం సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

పబ్లికేషన్స్ డివిజన్ సంపాదకునిపై ప్రసంగం

పత్రికలకు పారిశ్రమిక దృక్పథం వుండాలని, అవి పాఠకులకు ఆశ తగులు ప్రేరేపించేవిగా వుండాలని కేంద్ర ప్రభుత్వ పబ్లికేషన్స్ డివిజన్ ఎడిటర్ శ్రీ డి. అంజనేయులు ఇటీవల ఇక్కడ అన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థుల సుద్దేశించి అయన ఈ నెల 24వ తేదీన ప్రసంగించారు.

తమిళనాడు ప్రభుత్వం ప్రతిజిల్లాకు ఒక గ్రామీణ అభివృద్ధి పథకాన్ని నేలకొల్పాలన్న ప్రతిపాదన గురించి పరిశీలిస్తున్నట్టు ముద్రాస వార్త.

యు. పి. ముఖ్యమంత్రిగా తిరిగి కమలాపతి త్రిపాఠి

న్యూఢిల్లీ, అక్టోబర్ 26— ఉత్తర ప్రదేశ్‌లో తిరిగి శ్రీ కమలాపతి త్రిపాఠీయే ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పాలని, ప్రస్తుతానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఎటువంటి మార్పు చేయరాదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నిర్ణయించారు.

నిన్న తమను కలుసుకున్న శ్రీ త్రిపాఠీకి శ్రీమతి గాంధీ తమ తుదినిర్ణయాన్ని తెలియజేశారు.

పాధ్యమనంత త్వరలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుచేయాలనుని తమను కలుసుకున్న పత్రికలవారికి శ్రీ త్రిపాఠీ తెలియజేశారు.

రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి పదవి ఏర్పాటు మార్పునను ఎవరూ చేయలేదని తమ వద్ద అలాంటి ప్రతిపాదన ఏదీలేదని కూడా ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

తమ మంత్రివర్గం మరీ పెద్దదిగా గానీ మరీ చిన్నదిగా గాని వుండబోదని, రాష్ట్ర పరిమాణాన్ని అనుసరించి, వివిధ వర్గాలకు అవకాశం కల్పించేందుకు, పద్దదిగాకు అవసరం వుండగలదని శ్రీ త్రిపాఠి చెప్పారు.

అయితే కొత్త మంత్రివర్గంలో రాష్ట్రం నుంచి ఎన్నికైన ఏడు పదుమ్మలైన పదవులు పార్లమెంటు సభ్యులు వుండరాదని అధిష్ఠాన వర్గాల ద్వారా తెలుసున్నది.

శ్రీ శర్మ ప్రకటన

"ప్రస్తుతానికి ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో మార్పు విషయం అధిష్ఠానవర్గం ముందు లేదు" అని కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ నిన్న సాయంత్రం పత్రికలవారితో చెప్పారు.

అయితే వచ్చే సంవత్సరం జరిగే ఎన్నికల ముందు నాయకత్వాన్ని మార్చే అవకాశం వున్నదని తమ ప్రశ్నకు అన్నారు అని ప్రశ్నించగా, శ్రీ శర్మ వివరించలేదు.

బలహీన వర్గాలకు, అల్పసంఖ్యాకులకు తగినంతగా ప్రాతినిధ్యం వుండే విధ్య మంత్రివర్గం ఏర్పడాలని అధిష్ఠానవర్గం కోరుకున్నదని అయన వ్యక్తంచేశారు.

మంత్రివర్గాన్ని ఖరారు చేసేందుకు నిన్న ప్రొద్దుపోయాక శ్రీ శర్మ శ్రీ త్రిపాఠీ సమావేశం కావలసి వచ్చింది.

శ్రీ త్రిపాఠీ రేపు లక్నో బయలుదేరి వెడతారని అనుకుంటున్నారు.

కెనడాకు ప్రతినిధివర్గం

న్యూస్‌ప్రింట్ సరఫరా గురించి చర్చలకై

న్యూఢిల్లీ, అక్టోబరు 26— అత్యవసర ప్రాతిపదికపై న్యూస్‌ప్రింటు సరఫరాచేసే విషయం కెనడాలో న్యూస్ ప్రింట్ ఉత్పత్తిదారులతో చర్చలు జరిపడానికి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, ఇండియన్, ఈస్ట్రన్ న్యూస్ ప్రింట్ పేపర్ సొసైటీల పక్షాలతో కూడిన ప్రతినిధివర్గం ఒకటి రేపు కెనడా బయలుదేరనున్నది

కేంద్ర యూనివర్సిటీ

(1 వ పేజీ తరువాయి)

కేంద్ర విశ్వవిద్యాలయం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎలా చేయాలనే ప్రారంభిస్తుందని గవర్నర్ సంహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నేడు చెప్పారు.

అయిన దీని నుంచి జరిగి వచ్చారు

ఈ ప్రతిపాదనకు సంబంధించి వివరాలను తయారు చేస్తున్నారని అయిన విలేకరులతో చెప్పారు.

పట్టభద్ర పరీక్షలలో ప్రతిపాదించిన విధంగా కేంద్ర యూనివర్సిటీ నెహ్రూ కాలాటికల్ పార్కు పక్క పర్మనెంటు కాంపస్‌లో ఒక పనివాలలో పెడకొన్నట్లయితే ఎడిక్కడ అదికారు పూర్వకంగా అయిన్నప్పటికీ, ఈ భవనాలను తాత్కాలికంగా ఉపయోగించుకోవడానికి ఉస్మానియా యూనివర్సిటీ సిద్ధంగా వుంటుందని అధ్యక్షుడు సర్ జార్జ్ మింట్లి వ్యక్తంచేశారు.

వాల్మీక్ చర్య

(1 వ పేజీ తరువాయి)

సభ్యత్వంగల దేశాల సమితిలో అధ్యర్థిగా ఒక "అత్యవసర దళాన్ని" ఏర్పాటు చేయాలి ఈ విషయంలో గైకొన్న తీర్మాన గురించి సమితి ప్రధాన కార్యదర్శి 24 గంటల లోపుగా తన నివేదికను సమర్పించాలి"

ఈ తీర్మానాన్ని భద్రతామండలి 14-0 ఓట్లతో ఆమోదించింది. ఓటింగ్‌లో చైనా పాల్గొనలేదు.

ఈ తీర్మానాన్ని అమెరికా, సోవియట్ యూనియన్‌లు ఆమోదించాయి. అలీన రాజ్యాల తీర్మానం 'సముచితమైనది' అని సోవియట్ ప్రతినిధి శ్రీ మాలిక్ వర్ణించారు.

పశ్చిమాసియాలో ఉన్నవారికన్న కరాయుడులైన సైనిక పరిశీలకులను తక్షణం పంపివేయ మన్నారు. అలీన దేశాల సైనికులను ఎంపాలని శ్రీ మాలిక్ సూచించారు

ఈ తీర్మానాన్ని చాలా ఆమోదిస్తున్నట్టు బ్రిటిష్ ప్రధాని డోనాల్డ్ మిచ్చన చెప్పారు.

చైనా వ్యతిరేకత

పశ్చిమాసియాకు శాంతి పరిరక్షణకు సమితి సేనలను పంపడానికి చాలా వ్యతిరేకులమని, అయినా భద్రతా మండలి ఈ తీర్మానాన్ని వీటో చేయబోమని చైనా ప్రతినిధి హువాంగ్ హువా నిన్న ప్రకటించారు.

ఈ తీర్మానాన్ని ఈ కింది ఎనిమిది అలీన దేశాలు ప్రతిపాదించాయి: ఇండియా, ఇండోనేషియా, గినీ, కీన్యా, సోమాలియా, పెరూ, సూడాన్, యుగోస్లావియా

భద్రతా సంఘం సమావేశం వాయిదా

పశ్చిమాసియాలో సమితిదళాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించిన తర్వాత భద్రతా మండలి సమావేశం ఢాకా కాలమానం ప్రకారం నేటి తెల్లవారుజామున 3-24 గంటలకు వాయిదాపడింది.

అనివార్యమైతే తిరిగి సమావేశం కావడానికి భద్రతా మండలి సిద్ధంగా వుంటుందని అధ్యక్షుడు సర్ లారెన్స్ మింట్లి పత్రికలకు చెప్పారు

వాల్డీమ్ ఆదేశం

పశ్చిమాసియాలో కొత్తగా ఏర్పడిన సమితి శాంతి పరిరక్షక దళంలో పనిచేసే దానికి వెంటనే ఈజిప్టు వెళ్ళవలసిందిగా సైప్రస్‌లోని ఆస్ట్రియా, ఫిన్లాండ్, స్వీడన్ దేశాల సైనికులకు సమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ ఆదేశించారు

ఈ దళానికి తాత్కాలిక కమాండర్‌గా పనిచేయనున్నవారు మేజర్ జనరల్ ఎన్రికో సిలాస్సోను నియమిస్తున్నట్టు అయన ప్రకటించారు.

భద్రతా మండలి తీర్మానం చేసిన వెంటనే తాను గైకొన్నదన్న "తాత్కాలిక చర్య" అని అయన వివరించారు. పశ్చిమాసియాకు సమితిపక్షాన ఉన్నవారిమధ్యనుంచి త్వరగా వెళ్ళాలన్న ఆదేశంతో తాను ఈ చర్య గైకొన్నట్టు వాల్డీమ్ తెలియజేశారు

ఎమర్జెన్సీ ఫోర్సు సమితి సిబ్బంది సంఖ్య 912 వీరిలో ఆస్ట్రియాకు చెందినవారు 339 మంది, ఫిన్లాండ్‌కు చెందినవారు 287 మంది కాగా 286 మంది స్వీడన్‌కు చెందినవారు.

ఈజిప్ ఫిర్యాదు

పశ్చిమాసియాలో యుద్ధ విరమణ అమలులో జరిగిన రెండు రోజులలో భద్రతా మండలి రెండు తీర్మానాలు ఆమోదించినప్పటికీ ఇజ్రాయెల్ దళాలు సూయెజ్ ఎడమ తీరపు ప్రాంతాలను రాకెట్లతోను, వాహనాం బాంబులతోను దాడులు కొనసాగిస్తున్నట్టు ఈజిప్టు నిన్న భద్రతా మండలికి ఫిర్యాదు చేసింది.

ఇజ్రాయెల్ వైఖరి

జెరూసలెం, అక్టోబర్ 26— శాంతి పరిరక్షణ దళాన్ని పంపాలన్న భద్రతా మండలి నిర్ణయాన్ని ఇజ్రాయెల్ తిరస్కరించకపోవచ్చునని అధికారుల ద్వారా తెలుస్తున్నది. అయితే ఇజ్రాయెల్ ఏ విధమైన వైఖరి తీసుకుంటుందో తెలియచేస్తుందని అంటున్నారు.

పశ్చిమాసియాకు సోవియట్ యూనియన్ సైన్యాన్ని పంపవద్దని నిన్న జారీ చేసిన ఇజ్రాయెల్‌లో కొంత అందోళన కనపడుతోందని, అయితే భద్రతా మండలి తీర్మానం వెలువడగానే కొంత ఉపశమనం కలిగించిందని పరిశీలకులు అంటున్నారు.

దినవారక్షం

మహబూబాబాద్ రోడ్ల పరిస్థితి

మహబూబాబాద్ తాలూకాలో రోడ్ల స్థితి దారుణంగా వున్నది. కడచిన దశాబ్దంగా రోడ్ల బాగు గురించి ఎవ్వరు శ్రద్ధ తీసికోలేదు.

ఇంతవరకు తాలూకాలో ప్రజలకు రోడ్ల పోకర్యం లేదు. రోగులు, గర్భిణీ స్త్రీలు రక్షాలు లేనందున చాల ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల పరిస్థితి చూసిన పిదప వచ్చిన కొన్ని రక్షాలు నెలలో పలో పెళ్ళిపోయాయి.

ప్రభుత్వం వారు ప్రజల ఇబ్బందులు గమనించి త్వరలో రోడ్లను బాగుచేయడానికి పూనుకోవలెనని మనవి చేస్తున్నాము.

కుమారి సుకన్య,
మహబూబాబాద్, వరంగల్లు జిల్లా

"బలవంతాన రుద్దిన సంధులు"

అల్జీరియా హెచ్చరిక

అల్జీరియా, అక్టోబర్ 26— సంక్లిష్టమైన సమగ్రమైన పరిష్కారం చూపకుండా జరిపిన పశ్చిమాసియా యుద్ధం విరమణ. పశ్చిమాసియాలో మరింత తీవ్రమైన, ప్రమాదకరమైన యుద్ధానికు మాత్రమే దారితీయగలదని అల్జీరియా హెచ్చరించింది.

అల్జీరియా, పశ్చిమాసియా యుద్ధ విరమణ ప్రతిపాదనల గురించి వ్యాఖ్యానించడం ఇదే మొదటిసారి. యుద్ధ విరమణను అది తిరస్కరిస్తోంది.

ఈ జాతీయ హెచ్చరికనే అల్జీరియా ప్రెసిడెంట్ బౌమెడిన్ గోవన్ ఎంపిన లేఖకు విదేశాంగ మంత్రి అబ్దుల్ అజీజ్ బౌటఫ్లికా ప్రెసిడెంట్ బౌమెడిన్ ప్రాసిన లేఖలోవుంది.

"అత్యంత కీలకమైన ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు గలలోతైన కారణాలను అధ్యాస్త్రమవుతున్న పరిస్థితిని పూర్తిగా గణనలోకి తీసుకోకుండా, రాజీపై ఆధారపడిన శాంతి పరిష్కార మార్గాలను ఈ ప్రాంతంపై రుద్దడం ఎంత ప్రమాదభరితమో పశ్చిమాసియా పోరాటం స్పష్టంగా ఋజువు చేసినదని" బౌమెడిన్ అన్నారు.

అరబ్ దేశాల సమగ్రతను గౌరవించడం పైన, పాలస్తీనియన్ ప్రజల వ్యాయసమ్మతమైన హక్కులను పునరుద్ధరించడంపైన ఆధారపడి ఆ ప్రాంతంలో న్యాయమైన శాంతి నెలకొనవలసి వుంటుందని అయన అన్నారు.

అలిఘర్ యూనివర్సిటీ చట్టానికి సవరణలు

విజిటర్ హోదాలో రాష్ట్రపతిచే ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 26— అలిఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం చట్టాలలో కొన్నింటికి మార్పులు చేసిన సవరణలను ఆ యూనివర్సిటీ విజిటర్ హోదాలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఆమోదించినట్టు మొన్న ఇక్కడ అధికార వర్గాలు తెలియచేశాయి.

ఈ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ త్రైమాసికంలో సమావేశమవుతుంది. ఈ సవరణలు ప్రతిపాదించి, యూనివర్సిటీ అధ్యాపక సంఘం, కోర్టు, అకడమిక్ కౌన్సిల్ వ్యక్తం చేసిన అభిప్రాయం ఆధారంగా ఈ సవరణలు రూపొందించారు.

యూనివర్సిటీ ఛాన్సలర్‌గా, ప్రో-ఛాన్సలర్‌గా ఎన్నికైన కొత్త కౌన్సిల్ సిఫారసు చేసిన తరువాత మంచి కాకుండా కోర్టు చేసిన సిఫారసు ఆధారంగా విజిటర్ నియమించవలసి వుంటుందని ఈ సవరణలు సూచిస్తున్నాయి.

ఛాన్సలర్, ప్రో-ఛాన్సలర్‌లు ఇప్పటి వలె అయిదేళ్లు కాకుండా మూడేళ్ళు మాత్రమే అధికారంలో వుండాలని కూడా అవి ఎత్తిచూపుతున్నాయి.

తనకు సిఫారసు చేసిన అభ్యర్థుల జాబితాను అంగీకరించనప్పుడు కొత్త సిఫారసును కోరడానికి విజిటర్‌కు గల హక్కును తొలగించడాన్ని కూడా అవి ఉద్దేశిస్తున్నాయి

"దేశ నాయకత్వానికి విద్యార్థుల సన్నద్ధత"

తిరుపతి యూనివర్సిటీ స్నాతకోత్సవంలో తమిళనాడు గవర్నర్ ఉద్బోధ

("ఆంధ్ర

నరసాపురం, బాపట్ల తాలూకాలలో వేలాది ఎకరాల వరిపైరు మునక

నందిగామతాలూకాలో వాణిజ్యపంటలకు దెబ్బ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, అక్టోబరు 23 — పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం తాలూకాలో గత ఆరు రోజులనుంచి కుండపోతగా కురిసిన అధిక వర్షాలవల్ల చేతికి అందే తరుణంలో వేలాది ఎకరాలలోని 'మనూరి' వరి పైరు పూర్తిగా పీటముడిగి తీవ్రమైన నష్టం వాటిల్లినది.

కోసిన వరి పనలు పీట ముడిగి మొక్కు కూడా వచ్చినట్లు తెలుస్తున్నది. కోతకు సిద్ధంగా వున్న చేలుకూడా పీట ముడిగి మొలకవచ్చింది.

అధికారిక అంచనా ప్రకారం సుమారు 40 శాతం వరకు పంట నష్టం కాగలదని భావిస్తున్నారు.

ఈ సంవత్సరం రైతాంగానికి ఎడువులు అందుబాటులో లేకపోయినా, వాతావరణ అనుకూల పరిస్థితులవల్ల పంటలు బాగా పండాయని ఇంతవరకు సంతృప్తిపడ్డారు. కాని, ఈ అనూహ్య వర్షాలవల్ల వారి ఆశలు అడియాసలయ్యాయి.

'అక్కుమ్మ' పైరు పూత దశలో వుండడంవల్ల దానికి కూడా దాని నష్టం వాటిల్లగలదని భయపడుతున్నారు.

ప్రభుత్వం ధాన్యసేకరణ ధర పెంచి పండుకు రైతాంగం హర్షం ప్రకటించినా, ఈ తడి ధాన్యం విడుదలకు ప్రభుత్వం శ్రద్ధవహించి, కొనుగోలు ఏర్పాట్లు చేయగలదని వారు కోరుతున్నారు.

బాపట్ల తాలూకా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, అక్టోబరు 26 — కడచిన ఆరు రోజులనుండి ఎడతెరపిలేకుండా గుంటూరుజిల్లా బాపట్ల తాలూకాలో వర్షాలు కురుస్తుండడం వల్ల ఎగువ తాలూకాలనుంచి అన్ని ముదుగు కాల్వలు ఈ తాలూకాలోనుంచి సముద్రానికి చేరడంవల్ల వరదలు బాగా వస్తున్నాయి.

కోతలకు సిద్ధమైన అనేకవేల ఎకరాలు వినరీతిమయిన నష్టానికి గురయాయి.

అధిక దిగుబడి నిచ్చే కొత్త రకాలు, పొడుగు రకాలు పాలిపోయి గింజ మొలకెత్తే ప్రమాదం ఏర్పడినది.

21 నుంచి నిన్న ఉదయంవరకు 114 మిల్లిమీటర్ల వర్షం అంటే సుమారు అయిదు అంగుళాల వర్షం కురిసినది. అనేక చల్లపు ప్రాంతాలు జలమయమయాయి.

వాణిజ్య పైర్లకు వాటిల్లుతున్న నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నందిగామ, అక్టోబరు 26 — కడచిన వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల కృష్ణాజిల్లా నందిగామ తాలూకా, గన్నవరం పేట సబ్-తాలూకాలలో వాణిజ్య పంటలైన పొగాకు, పత్తి, మిర్చి, జొన్న మొదలైన పైర్లకు విపరీతమైన దెబ్బతగులుతున్నది.

ఇటీవలే వేసిన ఈ పైర్లన్ని ఎర్రబడి పోతున్నాయి. పొగాకుమొక్కలు కొన్నిచోట్ల ఇంకా పూర్తిగా కాలేదు. పొగాకు నాడుమన్ను కూడా చెడిపోతున్నాయి.

మొక్కల అడుగుభాగాలలో వీర్గుకలలో మొక్కలు వేళ్ళు క్రుళ్ళిపోయి తడిచిపోయి ప్రమాదం వున్నదని రైతులు భయాందోళనలకు చెందుతున్నారు.

జొన్న తేటగా పెరగదని, పొగాకు నాసిగా అయిపోయే అవకాశం వున్నదని, మొక్క ఎదుగుదల నిలిచిపోతుందని అనుకుంటున్నారు.

